GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం19-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చిత్రపురిలో 6 అంతస్తుల నిర్మాణం..! అధికారుల నిఘా ఏమైనట్లు..?

## పర్మిషన్ స్టిల్ట్ + 2.. నిర్మాణం మాత్రం ఏకంగా 6 అంతస్తులా..?



- గచ్చిబౌలిలో భవనం కూలిన ఘటన నుంచి పాఠాలు నేర్చుకోరా..?
- వివరణ కోరితే ఒకరు ఫోన్ లిఫ్ట్ చేయరు.. మరొకరు సర్కిల్ ఏసీపీని అడగమంటారు..!
- యజమాని పలుకుబడా..? అధికారుల చూసీచూడని ధోరణా..?

క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో: గచ్చిబౌలిలో ఐదు అంతస్తుల భవనం నిర్మాణ దశలోనే కుప్పకూలిన ఘటన భవన నిర్మాణాల పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు లేవనెత్తింది. అయినా అక్రమ నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణలో మార్పు కనిపించడం లేదంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) పరిధిలోని సెరిలింగంపల్లి జోన్, నార్సింగి సర్కిల్‌కు సంబంధించిన చిత్రపురి కాలనీలో ఓ భవన నిర్మాణం చర్చనీయాంశంగా మారింది. స్టిల్ట్ ం 2 అంతస్తులకే అనుమతి ఉందని స్థానికులు చెబుతుండగా, ఏకంగా ఆరు అంతస్తుల నిర్మాణం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే నిర్మాణం సాగుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం వెనుక భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయంటూ కాలనీవాసులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలకు స్వతంత్ర నిర్ధారణ కావాల్సి ఉంది. అసలు భవనానికి ఎన్ని అంతస్తులకు అనుమతి ఇచ్చారు? ప్రస్తుత నిర్మాణం ఆ అనుమతులకు అనుగుణంగానే ఉందా నిబంధనల ఉల్లంఘన జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?

మిగతా 2లో

**పూర్తి వివరాలతో రేపటి కథనంలో...!**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది..**



# పూల పండుగ..

# పల్లెల్లో బతుకమ్మ సందడి

- ం బతుకమ్మ.. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక
- ం మహాదేవపూర్ మండలంలో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు
- ం చిన్నారుల కోలాటాలు, సంప్రదాయ పాటలతో మార్మోగిన పల్లెలు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఉత్సాహంగా కొనసాగాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు నిర్వహించే బతుకమ్మ సంబరాలు పల్లెల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు సంబరాల్లో పాల్గొన్నారు.

మిగతా 2లో

**చిన్నారుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణ**

బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు లయబద్ధంగా కోలాటాలు ఆడుతూ,

# పూల జాతరగా సద్దుల బతుకమ్మ సంబరాలు

- సింగారం గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ఆటపాటలతో సందడి చేసిన మహిళలు, చిన్నారులు
- సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు
- ఆటపాటలు, కోలాటాలతో సందడి చేసిన మహిళలు



2లో

# పూల పండుగ.. పల్లెల్లో బతుకమ్మ సందడి



బతుకమ్మ పాటలకు అనుగుణంగా అడుగులు వేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. వారి ఆటపాటలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ ప్రాంగణాలు సందడిగా మారాయి.

**సంప్రదాయ పాటలతో పల్లెల్లో పండుగ శోభ**

మహిళలు బతుకమ్మ చుట్టూ చేరి సంప్రదాయ పాటలు ఆలపిస్తూ పండుగ సంబరాలను జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న జానపద గీతాలను ఆలపిస్తూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పారు. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, చిన్నారులు కలిసి పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. పల్లెల్లో ఎటుచూసినా బతుకమ్మ పాటలు, కోలాటాల సందడి కనిపించింది.

**కొత్త తరానికి సంప్రదాయాల పరిచయం**

బతుకమ్మ వేడుకలు కేవలం పండుగ సంబరాలకే పరిమితం కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే వేదికగా నిలుస్తున్నాయి. చిన్నారులు కోలాటాలు ఆడటం, సంప్రదాయ పాటలు నేర్చుకోవడం ద్వారా మన పూర్వీకుల నుంచి వస్తున్న సాంస్కృతిక వారసత్వం కొనసాగుతోంది. కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు కలిసి వేడుకల్లో పాల్గొనడం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

**తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ వేడుక**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేకమైనది. పూలను దేవతగా భావించి పూజించడం, ప్రకృతితో మమేకమవడం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగ జరుపుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. మహాదేవపూర్ మండలంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని మరోసారి చాటిచెప్పాయి. చిన్నారుల కోలాటాలు, మహిళల సంప్రదాయ గీతాలతో పండుగ వాతావరణం ఆహ్లాదకరంగా

# పూల జాతరగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా కొనసాగాయి. బతుకమ్మ.. దసరా, దేవి నవరాత్రి ఉత్సవాలు ఉండడంతో పట్టణాల్లో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామాల్లోకి చేరుకోవడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

**అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మూసి ఒడ్డు సింగారం గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా , చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా చాటి చెప్పారు. దుర్గాదేవి అమ్మవారి మండపాల వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమని పలువురు పేర్కొన్నారు. మహిళా భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

**నవభారత్ యూత్ ఆధ్వర్యంలో:**

నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలు చివరి రోజు సందర్భంగా సద్దుల బతుకమ్మ గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మలు పేర్చిన మహిళలకు బహుమతులు అందించారు.

**గణేష్ యూత్ ఆధ్వర్యంలో:**

తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ ఆటపాటలు ఆడారు. అనంతరం ర్యాలీగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా సాగిన బతుకమ్మ వేడుకలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. గణేష్ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు.

# ఇజ్జత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**క్రైమ్ మిర్రర్ కొండాపూర్:** ఇజ్జత్‌నగర్ డివిజన్ పరిధిలోని శిల్పా పార్క్ ఉదయ క్రెసెంట్ (ఉదయం క్రససెంట్ ) వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో కార్పొరేటర్ అభ్యర్థి గంగల రాధాకృష్ణ యాదవ్, బీజేపీ నాయకులు, స్థానిక ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మను మహిళలు రంగురంగుల పూలతో అలంకరించి, సంప్రదాయ పాటలు, ఆటలతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగల రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి వైభవానికి ప్రతీక అని అన్నారు. ఇలాంటి వేడుకలు మన సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలు స్థానికుల మధ్య ఐక్యతను, సాంస్కృతిక ఐకమత్యాన్ని చాటిచెప్పాయి.



## చిత్రపురిలో 6 అంతస్తుల నిర్మాణం..! అధికారుల నిఘా ఏమైనట్లు..?

ఈ నిర్మాణంపై వివరణ కోరేందుకు నార్సింగి సర్కిల్ ఏసీపీకి ఫోన్ చేయగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదని విలేకరి తెలిపారు. సెరిలింగంపల్లి జోన్ సీపీని ఫోన్‌లో సంప్రదించి విషయం ప్రస్తావించగా, సంబంధిత సర్కిల్ ఏసీపీని అడగాలని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఏసీపీ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని మళ్లీ వివరించగా, మెసేజ్ పంపించాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఒకవైపు నిర్మాణంపై స్థానికులు ఆరోపణలు చేస్తుంటే, మరోవైపు వివరణ కోసం ప్రయత్నించినప్పుడు స్పష్టమైన సమాధానం లభించకపోవడం చర్చకు దారితీస్తోంది. నిర్మాణ అనుమతులపై అధికారిక స్పష్టత ఇవ్వడం, ఫిర్యాదులు ఉంటే వాటిపై విచారణ చేపట్టడం సంబంధిత అధికారుల బాధ్యత కాదా అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులకు ఈ నిర్మాణం గురించి తెలిసే జరుగుతోందా..? యజమాని పలుకుబడి కారణంగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణల్లో వాస్తవమెంత..? నిర్మాణంపై జవీజ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా..?**

**పూర్తి వివరాలతో రేపటి కథనంలో...!**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది..!**

# ఎండిపోయిన వరి పొలాల్లో 'బతుకమ్మ ఆటపాటలు'

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** డిండి ఎత్తిపోతల పథకం సాధన సమితి ఆధ్వర్యంలో సింగారంలో ఎండిపోయిన వరి పొలాల్లో నిరసనగా బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు కాలువ మరియు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి, కిష్టారాంపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టులకు నీటిని తక్షణమే అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . మునుగోడు నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు అందించి ఇక్కడి రైతులకు, ప్రజలకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పొలగోని సైదులు,మేకల శ్రీనివాస్ రెడ్డి,మారగోని అంజయ్య గౌడ్,గురజాల సునీల్,గుర్రాల సురేష్,నవీన్, సాయి, నాగరాజు, మధు, మల్లయ్య,పరమేశ్, మహిళలు లింగమ్మ,అంజమ్మ, రాధ,బ్రదమ్మ,అండాలు లక్ష్మమ్మ, పావని సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు..





# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 18 :** మునుగోడు శివరామాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి..ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు..ఉదయం అలంకరణ పూజ, కుంకుమ పూజ, కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం దుర్గా హోమం నిర్వహించారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు.,గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు..ఆలయ అర్చకులు,గ్రామస్తులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గాదేవి అవతారంలో వాసవీమాత దర్శనం

**ఆకట్టుకున్న చిన్నారుల నవదుర్గల అలంకరణలు**



**వనపర్తి అక్టోబర్ 19 క్రైమ్ మిర్రర్** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబాలు తమ చిన్నారులను నవదుర్గల రూపాల్లో సుందరంగా అలంకరించి ఆలయానికి తీసుకువచ్చారు. చిన్నారులను అమ్మవారి స్వరూపాలుగా భావించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ దేవతామూర్తుల రూపాల్లో అలంకరించిన చిన్నారులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయంలో పండుగ సందడి నెలకొంది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# పెబ్బేరు మాస్టర్ మైండ్స్ విద్యార్థులు వైద్య విద్య ప్రవేశ పరీక్షలో విజయం

**వనపర్తి అక్టోబర్ 19 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేర్ మున్సిపాలిటీలోని మాస్టర్ మైండ్ స్కూల్లో పదవ తరగతి వరకు విద్యనభ్యసించి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా నేరుగా వైద్య విద్యలో ముగ్గురు విద్యార్థులు సీట్లు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు.వారి తల్లిదండ్రులకు. గర్వకారణంగా నిలిచారని పాఠశాల డైరెక్టర్ ఈ.రంగారెడ్డి మరియు కరస్పాండెంట్ ఈ లావణ్య ఎంబిబిఎస్ సీట్లు సాధించిన వారికి శాలువలతో ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. మాస్టర్ మైండ్ స్కూల్ డైరెక్టర్ ఈ. రంగారెడ్డి మాట్లాడుతూ 2023- 24 విద్యా సంవత్సరంలో మా పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసినటువంటి

**ఎం. లోహిత్, ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబ్‌నగర్.**

**పి. కేశవ్, సీఎంఆర్ మెడికల్ కాలేజ్, హైదరాబాద్.**

బి. గౌతమ్ నాయుడు, పిఎంఆర్ మెడికల్ కాలేజ్, చేవెళ్ల లో వైద్య విద్యనభ్యసించడానికి ప్రవేశాలు పొందడం మాకెంతో గర్వకారణం అని అన్నారు, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య వల్లే ఇలాంటి విజయాలు



సాధ్యమవుతున్నాయని తెలిపారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు వైద్యులు, ఇంజినీర్లు మరియు ఇతర ఉన్నత విద్యా రంగాల్లో రాణించేలా పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి సేవ చేయడం మాకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది అని డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ ఉపాధ్యాయ బృందం. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# హైకోర్ట్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డికి ఘన సత్కారం...

- **శాలువాతో సన్మానించి భగవద్గీత అందజేసిన చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్**
- **న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డ సత్తా - యువతకు స్ఫూర్తిగా మనీషా అనంత్ రెడ్డికి - అభినందనల వెల్లువ**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** న్యాయవ్యవస్థలో తన ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న యువ న్యాయవాదిని, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆదివారం మహాలింగాపురం గ్రామంలోనీ ఆమె నివాసంలో వెంకటేష్ మనీషా అనంత్ రెడ్డినీ కలిసి, శాలువాతో సత్కరించి, పవిత్ర భగవద్గీత పుస్తకాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. న్యాయం, ధర్మం, సత్యం అనే భగవద్గీత సూత్రాలను ఆమె తన న్యాయ ప్రస్థానంలో పాటించాలని ఆకాంక్షించారు.

**యువతకు స్ఫూర్తి:**

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ... "మనీషా అనంత్ రెడ్డి చిన్న వయసులోనే కష్టపడి చదివి, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. ముఖ్యంగా బీసీ, మహిళా వర్గాలకు ఆమె ఒక స్ఫూర్తి. ఆడపిల్లలు చదువుకుంటే ఏ స్థాయికి ఎదగగలరో ఆమె నిరూపించారు. న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డగా ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో తనదైన ముద్ర వేయాలని కోరుకుంటున్నాం. ఆమెకు భగవద్గీత ఇవ్వడం వెనుక కారణం ఏమిటంటే, న్యాయమూర్తి ఎప్పుడూ ధర్మాన్ని వీడకూడదు. కృష్ణుడు అర్జునుడికి చెప్పినట్లుగా ధర్మాన్ని నిలబెట్టాలి" అని తెలిపారు.మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ తనను కలిసి సత్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాజ్యాంగానికి లోబడి, నిష్పక్షపాతంగా న్యాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

**అభినందనల వెల్లువ**

మనీషా అనంత్ రెడ్డి ఎంపిక పట్ల చేవెళ్ల నియోజకవర్గంలోని న్యాయవాదులు, బీసీ సంఘం నాయకులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సత్కార కార్యక్రమంలో బౌరంపేట రామ్మోహన్ రెడ్డి ,పలువురు బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎంవిఎస్ఆర్ లో జరిగిన ప్రమాదం పట్ల డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఎంవిఎస్ఆర్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలిపారు. అలాగే, ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా మరియు పూర్తిగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె వైద్యులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల నిర్వాహకులు తగిన భద్రతా చర్యలు, అగ్నిమాపక నివారణ ఏర్పాట్లను పక్కాగా పాటించాలని హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణరక్షణకు కళాశాల యాజమాన్యాలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పారిజాత నర్సింహారెడ్డి సూచించారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న
- రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్
- పురాతన రహదారి పునరుద్ధరణతో ఆలయ స్థలానికి ఇబ్బంది కలగకుండా చూడాలి: కమిటీ సభ్యుల వినతి
- ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తానని కార్తీక్ రెడ్డి హామీ
- యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్** శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు తాళ్ళపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.



### ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,భవిష్యత్తులో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కార్తీక్ రెడ్డి చర్చించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

### పురాతన రహదారి పనులతో ఆలయ స్థలంపై ఆందోళన

బుద్వేల్ నుంచి రాజేంద్రనగర్ వరకు ఉన్న పురాతన రహదారి పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆలయ స్థలం అంశం తెరపైకి వచ్చింది. రహదారి పనులు ఆలయ ప్రాంగణం మీదుగా జరిగితే దేవాలయానికి సంబంధించిన స్థలం కోల్పోవాల్సి వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆలయానికి నష్టం కలగకుండా చూడటంతో పాటు,వర్సిటీ అధికారులతో మాట్లాడి దేవాలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

### ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తా

కమిటీ సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన కార్తీక్ రెడ్డి. సంబంధిత వర్సిటీ అధికారులతో చర్చించి ఆలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా తొలి మహిళా జూనియర్ సివిల్ జడ్జిగా గండు మనీషా అనంత్ రెడ్డి ఘనత

- మహాలింగాపురంలో ఘన సన్మానం - గ్రామానికే గర్వకారణమన్న సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :**తెలంగాణ రాష్ట్ర న్యాయవ్యవస్థ చరిత్రలో మహాలింగాపురం గ్రామం పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. తెలంగాణ హైకోర్టు ఇటీవల ప్రకటించిన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో గండు మనీషా అనంత్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా నుంచి తొలి మహిళా జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ఈ శుభ సందర్భంగా మహాలింగాపురం గ్రామంలో ఆమెకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ మసన్న గారి రాఘవేందర్ రెడ్డి మనీషా అనంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి, పూలమాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, “మన మహాలింగాపురం గ్రామానికి చెందిన ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మనీషా, తన కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష, పట్టుదలతో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. రంగారెడ్డి జిల్లాలోనే తొలి మహిళా జడ్జిగా ఆమె ఎంపిక కావడం యావత్ జిల్లా మహిళా లోకానికి స్ఫూర్తి. నేటి విద్యార్థినులు మనీషాను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి” అని ఆకాంక్షించారు. ఆమె భవిష్యత్తులో జిల్లా జడ్జిగా, హైకోర్టు జడ్జిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.



### కృతజ్ఞతలు తెలిపిన మనీషా అనంత్ రెడ్డి:

సన్మానానికి స్పందించిన జూనియర్ సివిల్ జడ్జి గండు మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ, తన విజయం వెనుక తల్లిదండ్రుల త్యాగం, గురువుల మార్గదర్శకత్వం, బుల్కాపూర్ మరియు మహాలింగాపురం గ్రామ ప్రజల ఆశీస్సులు ఉన్నాయని భావోద్వేగంతో తెలిపారు. “న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెడతాను. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అందేలా నిజాయితీగా, నిబద్ధతతో పని చేస్తాను” అని ఆమె హామీ ఇచ్చారు. చదువు ఒక్కటే సమాజంలో గౌరవాన్ని, ఉన్నత స్థానాన్ని ఇస్తుందని యువతకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బి. యాదగిరి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎన్. మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జి. నారాయణ, జి. మాణిక్ రెడ్డి, వార్డు మెంబర్ బి. విట్టల్, మాజీ వార్డు మెంబర్లు జాఫర్ ఖాన్, బి. వెంకటయ్య, నాయకుడి కుమార్, కె. కర్ణాకర్ రెడ్డి, ఎం. నరేందర్ రెడ్డి, ఎన్. నర్సింగ్ రావు, టి. బిక్షపతి, ఎన్. మాల్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మనీషా అనంత్ రెడ్డిని ఘనంగా అభినందించారు.





## బతుకమ్మ నిమజ్జన స్థలంలో లైట్ల ఏర్పాటు

**క్రైమెమిర్రర్ కమాన్‌పూర్, అక్టోబర్ 18:** బతుకమ్మ పండుగ సంబరాలను పురస్కరించుకుని కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రొడ్డం వద్ద నిమజ్జన స్థలంలో గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ లైట్లు ఏర్పాటు చేయించారు. ఆదివారం జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు చేపట్టారు. నిమజ్జన స్థలంలో సౌకర్యాలు కల్పించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పండుగల సందర్భంగా ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడంలో గ్రామపంచాయతీ ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్, వార్డు సభ్యులు మెరుగు కుమార్, పంజా సాయిరాం, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్యాల మహేష్ గౌడ్, సందీప్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రావులపల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రావులపల్లి రోడ్డు పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు పనుల పురోగతిని పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంపై రావులపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండలం పి ఏ సి ఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, , రావులపల్లి కలాన్ సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి, వెంకట రెడ్డి , ఉపసర్పంచ్ బొజ్జ సరిత వెంకట్ రెడ్డి,ఆలం ఖాన్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి వార్డు సభ్యులు సుప్రజా శ్రీకాంత్ రెడ్డి, మీనా మల్లేష్, ఉత్తరపల్లి ప్రభాకర్, పట్నం శ్రీనివాస్ (రాజు), గద్దె సురేష్, అమ్జాద్, సభ్యురాలు సునీత, సద్దాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు త్వరగా పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల్లో సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.





## ఆరెగూడెంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

**ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన దైద రవీందర్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, పెద్దకాపర్తి మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కందమళ్ల శిశు పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగంపల్లి కిషోర్, ఆరెగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, బోయపల్లి వెంకన్న గౌడ్, పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, యువ నాయకుడు అరుణ్, వెంకన్న, దశరథ, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ లింగయ్య



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** దసరా సందర్భంగా చొల్లేడులో గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ కదిరి లింగయ్య బట్టలు పంపిణీ చేశారు..గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బందిదే కీలక పాత్ర అని సర్పంచ్ లింగయ్య గుర్తుకు తెచ్చారు..ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనం అమరవాతి ప్రసాద్,2 వ వార్డు పగిల్ల సరిత,4 వ వార్డు సభ్యులు బుడిగపాక రవి,7 వ వార్డు వనం విజయ్,9 వ వార్డు జనగాం విజయలక్ష్మి, వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయిదుర్గంలో పండుగ సాయన్న174వ జయంతి వేడుకల పోస్టర్ విడుదల...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఈ నెల 22న రాయిదుర్గంలో ఘనంగా నిర్వహించేందుకు ముదిరాజ్ సంఘం నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు నీలం నరేందర్, అంబటి అశోక్, సదాల నరేందర్, నీలం సురేందర్, నీరుడి దేవేందర్, నీరుడి కిరణ్, వినోద్, వెంకటేష్, కాశి, హరినాథ్, కొరివి వినోద్, బంటు శ్రీకాంత్, గొర్రెంక శ్రీకాంత్, గొర్రెంక గణేష్, మన్నె శ్రీనివాస్, కొండ బ్రహ్మయ్య, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్యతో పాటు పలువురు ముదిరాజ్ నాయకులు, రాయిదుర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కోదాడ ఆర్టీసీ డిపోలో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

**ఆటపాటలతో సందడి చేసిన మహిళా ఉద్యోగులు.. సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు**

**కోదాడ, అక్టోబర్ 18(క్రైమ్ మిర్రర్):** కోదాడ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోదాడ ఆర్టీసీ డిపోలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లోపాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా చాటి చెప్పారు. ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఈ వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు



అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమని పలువురు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. ఈ కార్యక్రమంలో డిపో డిఎం శ్రీనివాస్, సీఐ నాగశ్రీ మహిళా కండక్టర్లు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు నాణ్యమైన ఇడ్లీలు.. మహిళా శక్తికి బీజేపీ సలాం!

**రూ.20కే ఆరు ఇడ్లీలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న చీడ సుభద్రకు బీజేపీ నాయకుల సన్మానం**

**భారత్ మాత చిత్రపటం అందజేసి అభినందనలు తెలిపిన నాయకులు..**

**కోదాడ, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లోనూ తక్కువ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ స్వశక్తితో జీవనం సాగిస్తున్న మహిళ చీడ సుభద్ర పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన సుభద్ర ఇంటింటికీ తిరుగుతూ కేవలం రూ.20కే ఆరు ఇడ్లీలు, నాణ్యమైన చట్నీ అందిస్తూ తన కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం హోటళ్లలో ఇడ్లీ ధరలు అధికంగా ఉన్నప్పటికీ, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకు ఇడ్లీలు విక్రయిస్తూ తనకు చేతనైనంతగా ప్రజలకు సేవ చేస్తున్న సుభద్ర సేవాభావం, కష్టపడే తత్వం అభినందనీయమని బీజేపీ నాయకులు కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో జీవనం సాగిస్తున్న ఆమె మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం (అక్టోబర్ 18, 2026) సుభద్ర సేవలను క్షేత్రస్థాయిలో గుర్తించిన బీజేపీ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు భారత్ మాత చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. సమాజంలో కష్టపడి జీవనం సాగించే మహిళలను



గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రవాస్ కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, బీజేపీ యువ నాయకుడు ఏపూరి సత్యరాజు మాదిగ, గుమ్మడవెల్లి సోమయ్య, తిరుపతయ్య, గోపి, వెంకట, గోపాలరావు, మహేష్, నరేంద్ర, హరికృష్ణ, నరేష్, విజయ్, సురేష్ తదితర బీజేపీ నాయకులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# నందిగామలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రముఖ గాయని మంగ్లీ, జంగిరెడ్డి సందడి**

**సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు**

**పాల్గొన్న పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం**





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 18:** పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ప్రముఖ గాయని మంగ్లీ, జంగిరెడ్డి వేడుకల్లో పాల్గొని మహిళలతో కలిసి సందడి చేశారు. మంగ్లీ ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోని హనుమాన్ మందిరం ప్రధాన కూడలి నుంచి చెరువు కట్ట వరకు మహిళలు బతుకమ్మలతో వెళ్లేందుకు నిర్వాహకులు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడి, అనంతరం గ్రామ చెరువులో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. సర్పంచ్ విక్రంగౌడ్ మహిళలకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసి వేడుకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ప్రముఖ గాయని మంగ్లీతో ఫొటోలు దిగేందుకు మహిళలు, యువకులు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా సర్పంచ్ విక్రంగౌడ్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామస్తులందరి సహకారంతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల పండుగలను ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ గ్రామస్తుల సహకారంతో అన్ని వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోరేమియా, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఆకట్టుకున్న ఒడిస్సీ, కూచిపూడి నృత్యాలు...**

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామంలో సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి, సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడుకున్నారు.ఈ సందర్భంగా భువనేశ్వర్ నుండి విచ్చేసిన శ్రీమతి రోజ్లిన్ మోహాపాత్ర తన శిష్య బృందంతో ఒడిస్సీ నృత్య ప్రదర్శనలో భో శంభో, జనసమ్మోహినీ పల్లవి, యుగే యుగే జగన్నాథ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ఈ ప్రదర్శనలో అనుష్క, సలోని, అర్పితా, పల్లవి, సాయి స్నేహ, సాయి శ్రద్ధలు పాల్గొన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో కుమారి యశస్వినీ శ్రీ బృందం “త్రిదేవి” కూచిపూడి నృత్య రూపకం ఆద్యంతం అలరించింది. లక్ష్మి, పార్వతి, సరస్వతి దేవీలు దుష్ట శిక్షణ కావించేందుకు దుర్గా అమ్మవారిగా అవతరించడం కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో లక్ష్మి ప్రియ, కార్తీక, దీప, అనూష, జోషిత, హాసిని తదితరులు పాల్గొని మెప్పించారు.

# వినాయక నగర్ కాలనీలో ఘనంగా దుర్గామాత నవరాత్రి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు,కాలనీవాసులు**

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాలనీలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేయడంతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రుల సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. దీక్షలో ఉన్న సభ్యులతో పాటు కాలనీవాసులు కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ పూజా కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. మహిళలు,కాలనీవాసుల భాగస్వామ్యంతో వినాయక నగర్ కాలనీలో దుర్గామాత ఉత్సవాలు భక్తి భావంతో కొనసాగుతున్నాయి.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ 43వ జన్మదిన వేడుకలు

**నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం:**

డాక్టర్ రాజా రమేష్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ పార్టీ యువనేత,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ 43వ జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి,రాజా రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, కార్యకర్తలు,అభిమానుల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.. ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి దశ నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బాల్క సుమన్, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్లమెంటు సభ్యుడిగా, ఆ తర్వాత శాసనసభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా ప్రజా జీవితంలో అద్భుతమైన సేవలు అందించారని కొనియాడారు. ఏళ్ల తరబడి వెనుకబడిన ఈ ప్రాంతంలో కరోనా విపత్కర పరిస్థితులు, ఎన్ని రాజకీయ ప్రతికూలతలు ఎదురైనా వెనుకాడకుండా నియోజకవర్గాన్ని సిరిసిల్ల, సిద్దిపేటలకు దీటుగా అభివృద్ధి పథంలో నడిపించారని ప్రశంసించారు.గత ఎన్నికల ఫలితాలను ఒక అనుభవంగా తీసుకుని, పార్టీ శ్రేణులంతా విభేదాలు వీడి ఏకతాటిపై నిలబడి పార్టీని మరింత బలోపేతం చేయాలని రాజా రమేష్ పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే బాల్క సుమన్‌ను రాబోయే రోజుల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుని అత్యున్నత స్థానంలో, రాష్ట్ర స్థాయిలో మంత్రిగా,దళిత ఉపముఖ్యమంత్రిగా చూడాలన్నదే ఈ ప్రాంత ప్రజలు, పార్టీ కార్యకర్తల కల అని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కార్యకర్త ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ పటిష్టతకు పునరంకితం కావాలని





కోరారు.కేవలం వేడుకలకే పరిమితం కాకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా గాంధారి మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాల్క సుమన్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం, స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూల పండుగ.. పల్లెల్లో బతుకమ్మ సందడి

**బతుకమ్మ.. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక**

**మహాదేవపూర్ మండలంలో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు**

**చిన్నారుల కోలాటాలు, సంప్రదాయ పాటలతో మార్మోగిన పల్లెలు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఉత్సాహంగా కొనసాగాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు నిర్వహించే బతుకమ్మ సంబరాలు పల్లెల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు సంబరాల్లో పాల్గొన్నారు.

### చిన్నారుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణ

బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు లయబద్ధంగా కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలకు అనుగుణంగా అడుగులు వేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. వారి ఆటపాటలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ ప్రాంగణాలు సందడిగా మారాయి.

### సంప్రదాయ పాటలతో పల్లెల్లో పండుగ శోభ

మహిళలు బతుకమ్మ చుట్టూ చేరి సంప్రదాయ పాటలు ఆలపిస్తూ పండుగ సంబరాలను జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న జానపద గీతాలను ఆలపిస్తూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పారు. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, చిన్నారులు కలిసి పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. పల్లెల్లో ఎటుచూసినా బతుకమ్మ పాటలు, కోలాటాల సందడి కనిపించింది.

### కొత్త తరానికి సంప్రదాయాల పరిచయం



బతుకమ్మ వేడుకలు కేవలం పండుగ సంబరాలకే పరిమితం కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే వేదికగా నిలుస్తున్నాయి. చిన్నారులు కోలాటాలు ఆడటం, సంప్రదాయ పాటలు నేర్చుకోవడం ద్వారా మన పూర్వీకుల నుంచి వస్తున్న సాంస్కృతిక వారసత్వం కొనసాగుతోంది. కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు కలిసి వేడుకల్లో పాల్గొనడం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

### తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ వేడుక

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేకమైనది. పూలను దేవతగా భావించి పూజించడం, ప్రకృతితో మమేకమవడం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగ జరుపుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. మహాదేవపూర్ మండలంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని మరోసారి చాటిచెప్పాయి. చిన్నారుల కోలాటాలు, మహిళల సంప్రదాయ గీతాలతో పండుగ వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.





## చిట్యాలలో ఘనంగా “దసరా అలైయ్--బలైయ్”

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాలలో మున్సిపల్ కార్మికులతో “దసరా అలైయ్--బలైయ్” కార్యక్రమం నిర్వహించారు. వరుసగా మూడో ఏడాది నిర్వహించిన ఈ కార్యక్రమంలో 45 మంది కార్మికులను శాలువాలతో సన్మానించి, కొత్త బట్టల కోసం ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.22,500 అందజేశారు.ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సంఘం తరఫున ప్రతి మున్సిపల్ కార్మికునికి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.ద

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

### దేవి శరన్నవరాత్రులు భక్తిభావానికి, ఐక్యతకు ప్రతీకలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం వెల్లివిరియాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కలిమిచర్ల గోపాల్, కార్యదర్శి రాజు, కమిటీ సభ్యులు శ్రీధర్, శేఖర్, ముత్యాలు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామలీలకు మంత్రి వివేక్‌కు ఆహ్వానం



**మందమర్రి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్ ):** మందమర్రి సింగరేణి పాఠశాల ప్రాంగణంలో విజయదశమి పర్వదినాన నిర్వహించే రామలీల ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ పార్టీ, గుర్తింపు సంఘం నాయకులు ఆహ్వానించారు. మంచిర్యాలలోని మంత్రి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు ఉత్సవాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# ఎం వి ఎస్ ఆర్ కళాశాలలో ఘోర ఘటన

### కూలిన లైటింగ్ సిస్టంతో విద్యార్థిని మృతి, పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు





**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్లోని ఎం వి ఎస్ ఆర్ కళాశాలలో శనివారం నాడు నిర్వహించిన సంగమం 2026 పేరుతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఏర్పాటుచేసిన లైటింగ్ సిస్టం కుప్పకూలడంతో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మృతి చెందడంతో పాటు పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడం జరిగింది. ఉత్సాహ భరితంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలతో కొలహలంగా జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా అక్కడ ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టం ఈదురు గాలులకు కుప్పకూలడంతో అక్కడే ఆనందోత్సవంతో విక్షిస్తున్న విద్యార్థులపై పడడంతో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తీవ్రంగా గాయపడి మృతి చెందడంతో పాటు పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడటం జరిగింది. ఈ ఘటనతో విద్యార్థి సంఘం అక్కడ చేరుకొని ఆందోళన వ్యక్తం చేస్తూ ఎంఎస్ఆర్ కళాశాలలో జరిగిన ఈవెంట్ కార్యక్రమంలో యజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందని, దీనికి పూర్తిస్థాయిలో యజమాన్యం బాధ్యత వహిస్తూ మృతి చెందిన, గాయపడ్డ విద్యార్థులకు పూర్తిస్థాయిలో కళాశాల యజమాన్యం బాధ్యత వహించాలని, ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దీని కారణమైన యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పలురు నాయకులు డిమాండ్ చేశారు.

# పలిమెల ఎంపీడీఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీల దర్శనం!

ప్రజలు వస్తున్నారు.. అధికారులు ఎక్కడ? మధ్యాహ్నం 12 గంటలకే వెలవెలబోయిన కార్యాలయం!

సిస్టమ్ ఆపరేటర్ సైతం కరువు.. పనుల కోసం వచ్చిన ప్రజలకు నిరాశే మిగులు!






**పలిమెల క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** పలిమెల: ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ కార్యాలయమే ప్రజలకు అందుబాటులో లేకపోతే సామాన్యుల గోడు ఎవరికి చెప్పుకోవాలి ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాల్సిన అధికారులు, సిబ్బంది విధులకు అందుబాటులో ఉన్నారా? అనే ప్రశ్నలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. అక్టోబర్ 17న మధ్యాహ్నం 12 గంటల సమయంలో పలిమెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయాన్ని పరిశీలించగా, కార్యాలయంలో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయని ప్రత్యక్ష పరిశీలనలో వెల్లడైంది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని సమాచారం. అంతేకాకుండా, సిస్టమ్ ఆపరేటర్ సైతం అందుబాటులో లేరని గుర్తించారు.

### ప్రజల సమస్యలు పట్టించుకునేదెవరు

గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తమ పనులు పూర్తవుతాయనే ఆశతో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు. కూలీ పనులు వదిలి, ప్రయాణ ఖర్చులు భరించి కార్యాలయానికి చేరుకున్న తర్వాత సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోతే వారి పరిస్థితి ఏమిటి ఒక పని కోసం ఎన్నిసార్లు కార్యాలయాల చుట్టూ తిరగాలి? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

### మధ్యాహ్నం 12 గంటలకే ఖాళీ కుర్చీలా

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సేవలు అందించాల్సిన సమయంలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండటం కీలకం. అయితే మధ్యాహ్నం 12 గంటల సమయంలోనే కార్యాలయంలో ఖాళీ కుర్చీలు కనిపించడం, సిస్టమ్ ఆపరేటర్ కూడా లేకపోవడం కార్యాలయ నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు? విధులకు హాజరయ్యారా? అనివార్య కారణాలతో బయటకు వెళ్లారా అనే అంశాలపై అధికారిక వివరణ రావాల్సి ఉంది.

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏది

మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల పనితీరును పర్యవేక్షించాల్సిన జిల్లా అధికారులు ఈ పరిస్థితిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. విధుల హాజరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రజలకు జవాబుదారీతనం ఎప్పుడు

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల కోసమే పనిచేయాలి. ప్రజలు పనుల కోసం వచ్చి అధికారుల కోసం ఎదురుచూస్తూ వెనుదిరిగే పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. పలిమెల ఎంపీడీఓ కార్యాలయంలో చోటుచేసుకున్న పరిస్థితిపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం అధికారుల బాధ్యత.. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం పాలనా వ్యవస్థ కర్తవ్యం. ఈ రెండింటిలోనూ నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి.

# మూసి ఒడ్డు సింగారం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం

- అన్నదానం గొప్ప సేవ...
- గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహణ
- దుర్గాదేవి ఆలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**క్రైమ్ మిర్రర్,పాలకీడు :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కనకదుర్గ నవరాత్రుల ఉత్సవ సందర్భంగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలోకెల్ల అన్న దానం గొప్పదని అన్నారు.పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు



దుర్గాదేవి ఆలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ బిక్షం, పెద్దలు సింగమోహన్ రావ్, సైదిరెడ్డి, మల్లేపల్లి కోటయ్య, శ్రీను, గణేష్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఎస్ఆర్ కళాశాల ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్లోని ఎంవీఎస్ఆర్ కళాశాలలో జరిగిన ఈవెంట్ కార్యక్రమంలో జరిగిన ఘటనలో ఒక బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని మృతి తో పాటు పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి. ఈ ఘటనపై కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈవెంట్ కార్యక్రమం నిర్వహించేటప్పుడు కళాశాల యజమాన్యం పూర్తిస్థాయిలో భద్రత



ఏర్పాట్లు చేయాలని, కళాశాల యజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఒక విద్యార్థిని మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని ఆవేదన మిగిల్చిందని, అంతేకాకుండా పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడం ఎంతో బాధాకరమని, దీనికి కళాశాల యజమాన్యం పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకొని వారికి నష్టపరిహారం చెల్లించాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళాశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,యువతులు, బాలికలు రంగురంగుల పువ్వులను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ,నృత్యాలు,భజనలు చేస్తూ బతుకమ్మ ప్రాంగణాలకు చేరుకొని గౌరీమాతలను ఒక్కచోట చేర్చి సామూహిక పూజలు నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పువ్వులతో పేర్చిన బతుకమ్మలు చూపరులను



ఎంతగానో ఆకట్టుకున్నాయి. పండుగను పురస్కరించుకొని మహిళలంతా తమ సొంత గ్రామాలకు చేరుకొని గ్రామాలు మొత్తం నిండుగా మారడంతో పాటు సంతోషాలతో విరబూసినట్లు కనిపించాయి. కొన్ని గ్రామాలలో మహిళలు పేర్చిన బతుకమ్మలకు ఆయా గ్రామాల పెద్దలు బహుమతులు ప్రధానం చేశారు.బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలకై ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఘాట్ ల వద్ద తగిన ఏర్పాట్లను చేశారు.ఈ వేడుకలలో ఆ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి

### అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారి పై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇస్లావత్ అనుసూజ (55) అనే మహిళ ఉడిపి హోటల్‌లో రోజువారీ కూలీగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 4:30 గంటల సమయంలో హోటల్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా, కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఆమెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అనుసూజ తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న ఆమె కుమారుడు ఇస్లావత్ రాజు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, తన తల్లిని చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించారు. అయితే, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుమారుడు ఇస్లావత్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి వెల్లడించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.మహిళలు తీరొక్క పూలతో



బతుకమ్మలు పేర్చి పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు.మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు బారి బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి,మార్కండేయ దేవాలయంకు బతుకమ్మను తీసుకెళ్లి ఆడిపాడారు...



# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, ఓర్సు రాజ్‌కుమార్, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్, నర్రా మోహన్‌రెడ్డి, అందె రాములు, జడల చిన్న మల్లయ్య, గాదవోని కొండయ్య, ఏర్పుల నరసింహ, కురు యాదయ్య, ఆనగంటి నరేష్, నారాయణ, రమేష్, నారాయణ మధుసూదన్, రాసమల్ల జానయ్య, అంశాల సత్యనారాయణ, కొత్త వెంకన్న, నీలకంఠం కిష్టయ్యతో పాటు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# సుదర్శన క్రియ, యోగ, ధ్యానం.. విజయానికి బలమైన పునాది

### చిన్నకాపర్తిలో హ్యాపీనెస్ కోర్సు ముగింపు కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రతిరోజూ సుదర్శన క్రియ, యోగ, ధ్యానం సాధన చేయడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత పెరిగి జీవితంలో విజయాలు సాధించవచ్చని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్, టీచర్ పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన హ్యాపీనెస్ కోర్సు ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు సుదర్శన క్రియ, యోగ, ధ్యాన సాధనలు చేయించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పల్లపు బుద్ధుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు. యువత, విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, పల్లపు ప్రశాంత్, పొలిమేర దశరథ, శేఖర్, ఆవుల రమేష్, వలిగొండ సత్యనారాయణ, శిలివేరు పరమేష్, గురిజ శంకరయ్య, దయాకర్, ఈరమళ్ళ శ్రీను, ఈరమళ్ళ వెంకన్న, శ్రీను, మహేష్, నరసింహ, స్వామి, భవాని మాలధారణ స్వాములు, యువకులు పాల్గొన్నారు.

